# శ్రీవారికి శఠగోపం

**-య్యాళ్ల అచ్యుతరామయ్య**

**వేంకటేశ్వరస్వామికి ఎంతో ఖరీదైన వజ్రాల నగలు చేయించినట్టు పేపర్లలో చదివి ఆయనైనా తనివితీరా చూద్దామని నేనుకుంటే కొంతమంది రౌడీషీటర్లలా నిలబడి దర్శనానికి వచ్చిన వాళ్లని చేతులు పట్టుకుని పక్కకి లాగి పారేస్తున్నారు. ఈ అవమానాన్ని భరించలేక నేనూ మా ఆవిడా ఒక స్తంభం పక్కనే నక్కి నిలబడ్డాం.**

మా ఆవిడ అన్నం గుండిగను నిలువుగా సగంవరకూ మాత్రమే తోమి ''ఏమోయ్! మిగిలిన సగం గుండిగను తోమడం నీ వంతు'' అని దాన్ని నా మొహాన పడేసిపోయింది.

అంతకుముందు అంట్ల గిన్నెల్ని నేనూ మా ఆవిడా సరి సమానంగా పంచేసుకుని తోమేసాం. గుండిగలో మిగిలిపోయిన అన్నాన్ని ఇప్పుడే వచ్చిన ముష్టాడికేసేసి ఆ గుండిగను తోమే పనిలో సగభాగాన్ని నాకు మిగిల్చేసిందన్నమాట!

''స్త్రీ పురుషుల సమానత్వం అంటే మరీ ఇంత ఇదిగా వుండక్కర్లేదేమో?'' అన్నాను కాస్త నెమ్మదిగానే.

''ఇంటి పనుల నుండి తప్పించుకోవడానికి మీ మగజాతి తరతరాలుగా మాపై సంధిస్తున్న అస్త్రం ఇదేగా? అదేం కుదరదు. నోర్మూసుకుని పని కానీయ్'' అని ఓ ఆర్డరు జారీ చేసింది.

సగం గుండిగకే మొత్తం జాతినే తిట్టిపోసే ఈమెతో ఏం మాట్లాడతాం! గబగబా తోమేసి పేపరు చదువుకుందామని హాల్లోకి వచ్చాను. ఓ చాకూ, మూడు ఉల్లిపాయలు తీసుకొచ్చి నా మొహాన కొట్టింది. నాకు మాత్రం పౌరుషం, పట్టుదలా వుండవా? ఒకటిన్నర ఉల్లిపాయలను మాత్రమే తరిగి మిగిలినవి ఆమెకొదిలేసి బాత్రూమ్‌లోకి దూరాను.

ఆమె చెబుతున్న సమానత్వమే కదా నేను పాటించాలి. ఏ పనైనా సరే ఇద్దరూ సరిసమానంగా పంచుకోవాలన్న నా భార్య మొండి పట్టుదలవల్లే పెళ్లయి నాలుగేళ్లయినా మాకు సంతాన యోగం లేకుండా పోయింది.

మా ఆవిడ మంచి మూడ్‌లో వుండడంచూసి నేనామె పక్కన చేరి ''చాలారోజుల తరువాత నా చిన్ననాటి స్నేహితుడు రవిచంద్ర తన భార్యతో మన ఇంటికి వస్తున్నాడు. కాబట్టి వాళ్లున్నన్ని రోజులైనా మనమిలా ప్రతీదీ సగం సగమని కొట్టుకోకుండా వుంటే బావుంటుంది'' అని తెలివిగా ఓ ప్రతిపాదన చేసాను.

''అలాగే'' అని అనేసరికి మొదటిసారిగా నాతో ఏకీభవించినందుకు నా గుండాగి పోయినంత పనయింది.

కానీ నా సంతోషం ఎక్కువసేపు నిలువనీయకుండా ఆమె తన మాటలను పూర్తి చేసింది. ''అలాగే నీ ఫ్రెండూ వాళ్లావిడా వున్నన్ని రోజులూ ఇంటి పనులు, వంట పనులూ అన్నీ నువ్వొక్కడివే చూసుకో. అప్పుడీ సగం సగమనే కొట్లాట వుండదు'' అంది మహా తెలివిగా.

నాకు తిరుపతికి ట్రాన్స్‌ఫర్ అయ్యాక బంధువుల దాడి అధికంగానే వుంటోంది. అయినా రవిచంద్ర వాళ్లొస్తున్నారంటే ఆనందంగా వుండి ఆమె మాటలు పెద్దగా పట్టించుకోలేదు.

ఊరుకున్నంత ఉత్తమం లేదని నేను మౌనంగా వుంటే ఆమే తిరిగి సంభాషణ ప్రారంభించింది.

''ఈరోజు కూడా సీతాఫలాలు తేలేదు కదూ'' అని ఫాల్ట్ ఫైండింగ్ కమిటీ చైర్మన్‌లా అడిగింది.

''నేను ఘోర నాస్తికుణ్ణని తెలుసుకదా? దేవుళ్లూ, దేవతలు పేర్లున్న వస్తువులేవీ నేను తేనని తెలియదా'' అన్నాను కొద్దిపాటి కోపాన్ని ప్రదర్శిస్తూ.

''నాకు తెలుసు. అసలు కారణం అది కాదు. సీతాఫలం కాబట్టి తేలేదు. అదే రామాఫలం అయితే ఎగురుకుంటూ తెచ్చేవాడివి. స్త్రీలను అవమానించే ఫ్యూడల్ మనస్తత్వం నీ నరనరాల్లో జీర్ణించుకుపోయింది'' అని మానవ మాత్రులకెవరికీ తట్టని ఘోరమైన పాయింటునొకదాన్ని లాగింది.

★★★

సాయంకాలం డాబాపై నిలబడి మాట్లాడుకుంటుంటే మా ఇంటిముందు ఆటో ఆగిన శబ్దం వినిపించింది. వెంటనే మా ఆవిడ కిందకి చూసి తర్వాత నావైపు తిరిగి ''రవిచంద్రా విజయా వచ్చారు పోరా'' అని సంతోషంతో గట్టిగా అరిచింది.

నేను కిందకి వెళ్లి ''హాయ్ రవీ బాగున్నావా? ఏమ్మా కులాసానా?'' అని పలకరించి వాళ్లను కూడా డాబామీదకి తీసుకొచ్చాను.

మా ఆవిడ రాజ్యం ఎదురొచ్చి ''రండి...రండి ప్రయాణం బాగా జరిగిందా?'' అని పలకరించింది.

నేను కాస్త గుండె దిటవు చేసుకుని మా ఆవిడ వైపు తిరిగి ''ఏరా కాస్త మాకు కాఫీ కలుపుకురాకూడదూ?'' అన్నాను.

ఏ కళనుందో మా ఆవిడ మరో మాట మాట్లాడకుండా క్రిందకి నడిచింది. విజయ కూడా ఆమెను అనుసరించింది.

రవిచంద్ర కుర్చీని నా దగ్గరకు లాక్కుని ''ఒరేయ్ రామారావ్! రోజులెంతగా మారిపోయినా మొగుడూ పెళ్లాళిలా ఏరా పోరా అనుకోవడం బావుండలేదురా'' అన్నాడు ఇబ్బందిగా.

''ఓ అదా! నా గురించి నీకు బాగా తెలుసుకదా. దేవుడి పేరుతో పిలిపించుకోవడం నాకిష్టంలేదు. మా గురువుగారు గోపరాజు రామచంద్రరావుగారు తన పేరును గోరాగా మార్చుకున్నారు. కాబట్టి పోరంకి రామారావుఅన్న నా పేరును పోరాగా పెట్టుకున్నాను. మా ఆవిడ వీర ఫెమినిస్టు కాబట్టి పెళ్లయినా తన ఇంటి పేరును మార్చుకోకుండా ఏనుగుల రాజ్యలక్ష్మినల్లా ఏరాగా కుదించుకుంది'' అని మా పేర్ల వెనుకనున్న అసలు పురాణాన్ని విప్పి చెప్పాను.

''ఓరీ నీ అఘాయిత్యం కూలా! నీకింకా ఆ నాస్తిక చాదస్తం వదలకపోగా బాగా ముదిరినట్లుందే! అది సరేగానీ మొత్తంమీద ఆ వెంకన్న నిన్ను తన దగ్గరకు రప్పించుకున్నాడురోయ్'' అన్నాడు రవిచంద్ర.

''ఎవరూ! మా బట్టలు ఇస్త్రీ చేసే వెంకన్నే?'' అన్నను మా వాడ్ని కాస్త ఆట పట్టించాలనే.

''ఛీ... అవేం మాటలురా'' అని లెంపలేసుకుని ''కలియుగదైవమైన వేంకటేశ్వరస్వామిని నువ్వింతలేసి మాటలంటున్నా నీ నోరు పడిపోకుండా వుందంటే ఆయనెంతటి కరుణామయుడో కదా. నీవు నమ్మినా నమ్మకపోయినా భగవంతుడు భక్తులకంటే తనని వ్యతిరేకించే వాళ్లనే ముందుగా కనికరిస్తాడు'' అన్నాడు

తృప్తిగా.

''దేవుడు తొందరగా కరుణించడంకంటే భక్తుడికి మరేం కావాలి? నీవు చెప్పినదాంట్లో నీకు నమ్మకముంటే వెంటనే నీవూ దేవుడిపై తిట్ల దండకాన్ని ప్రయోగించాలి. ఛీ అంటున్నవాడ్ని కూడా అక్కున చేర్చుకోవడానికి మీ దేవుడికి సిగ్గూ ఎగ్గూలేదు'' అన్నాను.

''నీతో వాదవలెందుగ్గానీ ఒక్కటి మాత్రం నిజం. తిరుమల కొండపైన ప్రతీదీ వ్యాపారమైపోయినా శ్రీవారి విగ్రహంలో మాత్రం గొప్ప పవరుంది'' అన్నాడు రవి.

''సర్లే.... గుడికి తాళం వేయకుండా ఒక రాత్రి వదిలేస్తే తెలుస్తుంది ఆ విగ్రహంలో ఎంత పవరుందో? మర్నాటి ఉదయానికి మొత్తం బంగారంతోపాటుగా విగ్రహాన్ని కూడా ఎత్తుకుపోతారు. నిన్ననే ఏమైందో తెలుసా? తిరుమల ఆలయంలోని పరకామణిలో పర్యవేక్షణాధికారిగా పని చేస్తున్న పెద్దమనిషి లంగోటిలో అయిదొందల రూపాయల కట్టను దాచుకుని తనకు హైడ్రాసిల్ ఉందని అబద్ధం చెప్పి తప్పించుకోబోతుంటే మీ దేవుడేమీ మహత్యం చూపించలేకపోయాడు. ఆఖరికి మానవమాత్రులైన విజిలెన్స్ అధికారులే ఆ లంగోటీ దొంగగారిని పట్టుకోవాల్సి వచ్చింది'' అన్నాను ఆవేశంగా.

''భగవంతుడేమన్నాడు అన్నిటిలోనూ నేనున్నాను అని. ఆ విజిలెన్స్ అధికారిలో భగవంతుడు లేడూ'' అన్నడు రవి ధీమాగా.

''ఆహా... అన్నిటిలోనూ ఆయనే వుంటే ఆ లంగోటి వీరుడిలోనూ భగవంతుడు వుండాలికదా. అంటే ఓ దొంగ భగవంతుడ్ని మరో మంచి భగవంతుడు పట్టుకున్నాడా?''

''ఆ భగవంతుడి లీలలు అర్థం చేసుకోవడానికి నీకూ నాకూ వున్న శక్తి ఏ పాటిదీ?''

ఇంక వాదనని కొనసాగించడం నాకిష్టంలేదు. కాలేజీలో చదువుకుంటున్నప్పుడు వాడూ నేనూ ప్రాణస్నేహితులం. కానీ మా ఇద్దరి మధ్యా ఏ విషయంలోనూ ఏకాభిప్రాయం కుదిరేదికాదు. ఎంతగా వాదించుకున్నా తిట్టుకున్నా మా స్నేహంలోని గాఢత ఏమాత్రం తగ్గేదికాదు.

★★★

నేనూ రవిచంద్రా డాబాపై కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాం.

''ఒరేయ్ రామారావ్...సారీ పోరా! ఛీ ఛీ ఇదేం పేరురా నాయనా! పోనీలే వణికే గోళం అన్నట్లు పేరులో ఏముందిలే''

''వణికే గోళమా?''

''అదే షేక్స్పియర్. ఆయన ఇంగ్లీషులో చెప్పిన మాటలను తెలుగులో చెప్పుకుంటున్నప్పుడు ఆయన పేరును కూడా తెలుగులోనే చెప్పుకోవాలిగదా''

''ఒరేయ్ రవీ! నన్నంటావ్‌గానీ నీక్కూడా గుమ్మడికాయంత వెర్రుందిరోయ్'' అన్నాను.

''ఆ సంగతి తరువాత తేల్చుకుందాం. ముందుగా మా ఈ తిరుపతి ప్రయాణం వెనకనున్న అసలు కథ చెబుతాను. భక్తి శ్రద్ధలతో విను. ఈ రకంగానైనా నీకు పుణ్యం వస్తుందేమో. మూడ్నెలక్రిందట నాకు విపరీతమైన కడుపునొప్పి వచ్చింది. అపెండిసైటిస్ అని చెప్పి డాక్టర్లు వెంటనే ఆపరేషన్ చేయాలన్నారు. అప్పుడు మా ఆవిడ నాకు నొప్పి పూర్తిగా తగ్గిపోతే నీ కొండకొచ్చి కాసు బంగారం సమర్పించుకుంటానని మొక్కుకుంది''

''మీ ఆవిడ 'నాకు నొప్పి పూర్తిగా తగ్గిపోతే' అని మొక్కుకుంటే నొప్పి ఆవిడికేమోనని దేవుడు కన్‌ఫ్యూజ్ అయిపోలేదా?''

''నువ్వు నోర్మూయ్. మధ్యలో కలగచేసుకోకు. ఆవిడలా మొక్కుకుంది కదా. నిజంగానే నొప్పి తగ్గిపోయింది కొన్ని రోజులకి.''

''ఆ! ఆపరేషన్ చేయించుకోకుండానే''

''ఆపరేషన్ చేయించుకున్నాలే''

''మరి దేవుడు చేసిందేమిటి?''

''అదే నీ అజ్ఞానం. మానవ ప్రయత్నంగా మనం చేయాల్సిందంతా చేస్తే దైవం తన అనుగ్రహాన్ని మనపై చూపిస్తాడు'' అని గొప్ప వేదాంత రహస్యాన్ని నాకు ఉచితంగా బోధించాడు.


''అదీ నీకు ఆపరేషన్ చేసిన డాక్టర్‌కు చెందాల్సిన క్రెడిట్. ఉత్త పుణ్యానికి మీ దేవుడు కొట్టేసాడన్న మాట''


★★★

మావాడి మాటను కాదనలేక మేము కూడా తిరుమల కొండపైకి ప్రయాణమయ్యాం.

కాటేజీలోకి దిగగానే ఎదురుగావున్న వెంకటేశ్వర స్వామి, మంగాదేవి ఫోటో చూసి మా ఆవిడ ''దేవతా స్త్రీలకే ఇంత అవమానం జరిగినప్పుడు మానవ స్త్రీలు ఒక లెక్కా ఈ మగాళ్లకు'' అని శివాలెత్తి పోయింది.






సంగతేమిటని చూస్తే ఆ ఫోటోలో ఇద్దరి బొమ్మలున్నా పూలదండను మాత్రం ఒక్క వెంకటేశ్వరస్వామికే వేసారు.

మనిషికో వెర్రి మహిలో సుమతీ అనుకున్నారో ఏమో రవీ, వాళ్లావిడా మమ్మల్నిద్దర్నీ చూసి చిన్నగా నవ్వుకున్నారు.

అంతా సిద్ధమై గుడికి బయలుదేరుదామనుకునే సరికి హఠాత్తుగా మా ఆవిడ కనిపించకుండాపోయింది. బాత్రూమ్‌లో కూడా లేదు. ఎవరైనా కిడ్నాప్ చేసారా అని డౌటొచ్చింది. అంతలోనే నాది మరీ అత్యాశ అనిపించింది.

ముగ్గురం మూడువైపులకూ వెళ్లి వెతకడం ప్రారంభించాం. అంతలో ఒకామె నవ్వుతూ కళ్యాణ కట్ట నుండి నావైపుగా వస్తోంది. అప్పుడే చేయించుకున్న గుండేమో తళతళలాడుతోంది. ఈమెను ఇంతకు ముందెప్పుడో చూసినట్లుగా అనిపిస్తోందిగానీ వివరాలు గుర్తుకు రావడంలేదు.

''అదేమిటి అలా చూస్తారు? నేను రాజ్యాన్ని''

''ఆ! నీకేమొచ్చిందే పోయేకాలం. చెప్పా పెట్టకుం డా గుండు చేయించు కున్నావ్?'' అని మొదటిసారిగా ఆమెపై అరిచాను.

''ముందుగా నీకెందుకు చెప్పాలి? పుట్టుకతో వచ్చిన జుట్టు. దానిపై నాకు సర్వహక్కులూ వున్నా యి. భార్య గుండు చేయించుకోవాలంటే భర్త అనుమతి తీసుకోవాలా?''

''అదే నాకు నచ్చింది. స్త్రీని ఒక వ్యక్తిగా కాకుండా ఓ సౌందర్య వస్తువుగా చూస్తున్న సమస్త పురుషాధిక్య భావ జాలానికి నిరసనగా నేను గుండు చేయించుకున్నాను''

''అలా అయితే ముక్కూ చెవులూ కూడా కోయించుకోలేకపోయావా? అచ్చం తాటకి అక్కగారిలా వుండి ఎంతో అసౌందర్యంగా వుండేదా నివి'' అని కసిగా మనసులోనే అనుకున్నాను.

కొంతసేపటికి మళ్లీ అందరం కాటేజీల్లోనే కలుసుకున్నాం.

మేం స్పెషల్ దర్శనం టిక్కెట్లు తీసుకున్నా గుడి లోపలికి వెళ్లేసరికి ధర్మదర్శనం క్యూలోని జనం కూడా మాతో కలిసిపోవడంతో తొక్కిసలాట ఎక్కువైంది. దానికితోడు 'గోవిందా గోవిందా' అని ఒకటే గోల. వెనక్కి పోదామంటే దారిలేదు.

వేంకటేశ్వరస్వామికి ఎంతో ఖరీదైన వజ్రాల నగలు చేయించినట్టు పేపర్లలో చదివి అవైనా తనివితీరా చూద్దామని నేననుకుంటే కొంతమంది రౌడీషీటర్లలా నిలబడి దర్శనానికి వచ్చిన వాళ్లని చేతులు పట్టుకుని పక్కకి లాగి పారేస్తున్నారు. ఈ అవమానాన్ని భరించలేక నేనూ మా ఆవిడా ఒక స్తంభం పక్కనే నక్కి నిలబడ్డాం.

రవిచంద్ర, విజయ తమ మొక్కు చెల్లించుకోవడానికి హుండీవైపుగా వెళ్లారు.



## ఒద్దికైన ఇల్లాలి కోసం

మలయాళ చిత్రరంగం నుంచి తమిళ రంగానికి అక్కడి నుంచి తెలుగుకీ వచ్చిన యువ హీరో వినీత్ ఇప్పటికి దాదాపు అన్ని భాషల్లోనూ 50కి పైగా చిత్రాల్లో నటించాడు. అతని కెరీర్‌ని గొప్ప మలుపు తిప్పి తెలుగు వారికి కూడా దగ్గర చేసిన చిత్రం 'ప్రేమదేశం'. 28 సంవత్సరాల ఈ యువ హీరోకి ఇంకా పెళ్లి కాలేదు. ఆ ప్రస్తావనే అతని దగ్గర తీసుకొస్తే -'సాంప్రదాయబద్ధంగా, చక్కగా ఒద్దిగ్గా కనిపించే తెల్లనైన అమ్మాయి అయితే బావుంటుందని అనుకుంటాను. కానీ ఇంతవరకూ నా ఆశలకనుగుణంగా వున్న అమ్మాయెవరూ నాకు ఎదురుపడలేదు' అంటూ ముసిముసిగా నవ్వేస్తాడు.

కొద్ది క్షణాల్లోనే మళ్లీ మా ఆవిడ కనిపించకుండాపోయింది. వెనక్కి తిరిగి ''మా గుండావిడ కనిపించిందా?'' అని ఓ పెద్దమనిషిని అడిగాను.

ఆయన నావంక సీరియస్‌గా చూసి ''తిరుమల కొండపై నిలబడి మా గుండావిడ కనిపించిందా? అనడిగితే ఎవరేం చెప్పగలరయ్యా?'' అని విసుక్కున్నాడు.

అన్ని వేల గుండ్లలో ఏ గుండని వెదికేది?

★★★

మొత్తంమీద నలుగురం ఒక చోటికి చేరి గుళ్లోంచి బయటపడి మా కాటేజీ వైపుగా బయలుదేరుతుంటే ''మంగాదేవి గుడికి వెళ్దాద్దూ'' అంది విజయ.

''ఆమెగారి గుడి ఈ కొండమీద లేదు. క్రిందనే మంగాపురం అనే చోట వుంది'' అన్నాను.

''భార్య కాబట్టి ఆమె గుడి నేలపై కట్టారన్న మాట. ఆడా మగా వివక్ష దేవుళ్లలో కూడా తప్పలేదు ఆఖరికి'' ఈ మాటలన్నది మా ఆవిడ అయితే ఆశ్చర్యపోవాల్సింది లేదు. విజయ అలా మాట్లాడేసరికి కొంపదీసి మా ఆవిడ ఈమెను ఆవహించలేదుకదా అనిపిం చింది.

మా ఆవిడ చాలా సంబరపడిపోయి ''చాలా బాగా చెప్పారు'' అని వత్తాసు పలికింది.

''ఒరేయ్ రవీ! బీబీ నాంచారికి గుడి కట్టలేదా?'' అన్నాను.

''ఆవిడెవరు?'' అంది విజయ ఆశ్చర్యంగా.

ఆమెకు బొత్తిగా పురాణ జ్ఞానం లేనట్టుందే అని ఆశ్చర్యపోతూ ''ఆమె మీ స్వామి సెకండ్ సెటప్'' అన్నాను రవి వంక ఓరగా చూస్తూ.

వెంటనే విజయ ఆశ్చర్యంగా చూస్తూ ''అవునా? ఎంత దేవుళ్లయినా వాళ్లూ మగాళ్లేకదా! ఎక్కడికి పోతాయా పోకిరీ వేషాలూ?'' అంది.

అంత అమాయకంగా కనిపించే విజయ అలా మాట్లాడేసరికి నేనూ రవీ

# పచ్చని చెట్లకు పచ్చనోట్లు 'కాస్తాయా'?..

డబ్బుని ఆదా చేయడానికి అనేక విధానాలు అమలులోకి వచ్చాయి. అందులో సరికొత్త విధానం-చెట్లమీద పెట్టుబడి పెట్టడం! మెల్ల మెల్లగా ప్రాచుర్యం సంతరించుకున్న ఈ బిజినెస్ ఈమధ్యకాలంలో బాగా వెలుగు చూసింది. దాదాపు 300 పైగా కంపెనీలు అనేకమందిచేత చెట్లమీద డబ్బుని పెట్టుబడి పెట్టించాయి. మార్కెట్‌లో చాలారకాల పాంటేషన్ స్కీములున్నాయి. టేకు, శాండిల్‌వుడ్, రోజ్‌వుడ్, మామిడి, కొబ్బరి, కాయగూరలు, వరి మొదలైన స్కీములు ఎక్కువగా అమలులో వున్నాయి.



1991 సంవత్సరంలో హైదరాబాద్‌లో టేకు ప్లాంటేషన్ స్కీమ్‌ని మొట్టమొదట ప్రారంభించారు. పచ్చదనాన్ని కాపాడాలనే సత్సంకల్పంతో ప్రారంభమైన టేకు ప్లాంటేషన్ లాభసాటిగా కనిపించేసరికి పచ్చని చెట్లమీద పచ్చనోట్లు సంపాదించాలని దీనిమీద చాలమంది డబ్బు ఆదా చేస్తున్నారు. ఈ ప్లాంటేషన్ ప్లానింగ్‌లో చాల కంపెనీలు మాత్రం మూతపడ్డాయి. ప్లాంటేషన్ సంస్థ తన ఖాతాదారుల్ని టేకు ప్లాంటేషన్ నిమిత్తం ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టమంటుంది. పది సంవత్సరాల తర్వాత లక్ష రూపాయలు పది లక్షల రూపాయలవుతాయని ఆశాసౌధాలు చూపిస్తుంది. ఖాతాదారుల ఆశల్ని నిజాయితీగా నెరవేర్చే కంపెనీలు కొన్ని మాత్రమే! చాల కంపెనీలు మాత్రం ప్రజల్ని మాటలతో మభ్యపెట్టి మోసం చేస్తున్నాయి. కేరళాలో ప్లాంటేషన్ కంపెనీలు 41 లెక్కకు తేలితే, వాటిలో నిజాయితీగా పనిచేసేవి కేవలం మూడు మాత్రమే!

టేకు ప్లాంటేషన్ కంపెనీలు తమ ఖాతాదారులు ఆదాచేసిన డబ్బుకి 80 నుంచి 100 రెట్లు డబ్బు ముట్టచెబుతామని వాగ్దానం చేస్తాయి. 20 సంవత్సరాల్లో టేకు 40 క్యూబిక్ ఫీట్‌కి విస్తరిస్తుందని ప్లాంటేషన్ కంపెనీవారు నమ్మబలుకుతారు. కాని అటవీశాఖ సంబంధిత అధికారుల్ని ప్రశ్నిస్తేమాత్రం, 20 సంవత్సరాల్లో టేకు 15 నుంచి 20 క్యూబిక్ ఫీట్ వరకే విస్తరిస్తుందని చెబుతారు. భోపాల్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్న రవి బాలసుబ్రమణియన్ 20 ఏళ్లలో టేకు 40 క్యూబిక్ ఫీట్‌కి ఎదగడం సంభవమేనంటాడు. ప్లాంటేషన్స్ మీద పెట్టుబడి పెట్టినవాళ్లంతా ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని, చెట్లు ఎదగడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు చర్చించుకుంటూ, దగ్గరుండి చెట్లను పరిరక్షించుకోవాలి.

వరి పంట విషయానికొస్తే, ప్లాంటేషన్ కంపెనీ తమ ఖాతాదారునిచేత పాతికవేలు లేక ఏభైవేలు పెట్టుబడి పెట్టిస్తుంది. ప్రతి సంవత్సరం ఖాతాదారునికి ఆదాయం వచ్చేలా కూడా చేస్తుంది. ఎలాగంటే పండిన పంటలో కొంత పంటను ఖాతాదారునికి ప్రతి ఏటా ఇస్తుంది. ఖాతాదారుడు పెట్టిన పెట్టుబడికి సరిసమానంగా పదేళ్లలో పంట రూపంలో వచ్చేస్తుంది. ఆ తర్వాత స్థలం మిగిలిపోతుంది.

ప్లాంటేషన్ మీద ఆదాచేయడం మాట ఎలావున్నా తుపానులు, వరదలు లాంటి ప్రకృతి వైపరీత్యాలవల్ల చెట్లు కూలిపోయి, వాటిమీద పెట్టిన పెట్టుబడినంతా నష్టపోతున్నారు. ప్లాంటేషన్స్‌కి ఇన్సూరెన్స్ కూడా వుంటుంది. కాని మొక్కగా నాటినప్పుడున్న విలువనే ఇన్సూరెన్స్ కంపెనీలు లెక్కగట్టి ఇస్తాయి. అంతేగాని ఐదారేళ్లు ఎదిగిన చెట్లు కూలిపోతే, అప్పటి రేటు ప్రకారం వెల కట్టి ఇవ్వరు. అందువల్ల ఇన్సూరెన్స్ చేయ డం వల్ల పెద్దగా ఒరిగే ప్రయోజనం ఏమీలేదు.

ప్లాంటేషన్స్ వల్ల ఒరిగే పెద్ద ప్రయోజనం ఏమిటంటే, ఎటుచూసినా పచ్చనిచెట్లు పెరిగి కాలుష్యంలేని మంచి వాతావరణం ఏర్పడి, అందరికీ ఆరోగ్యం చేకూరుతుంది. అంతేకాదు, దీనివల్ల విత్తనాలు కూడా లభ్యమౌతాయి.

ఇండియాలో 17 శాతం భూభాగం అడవులతో నిండివుంది. కాని దీనివల్ల నష్టం కూడా లేకపోలేదు. పచ్చని చెట్లు పెరుగుతూ వచ్చి తిండి గింజలు పండించడానికి భూభాగాన్ని లేకుండాచేస్తే అప్పటి పరిస్థితి ఎలా వుంటుందో ఊహించడానికే సాధ్యంకాదు.

ప్లాంటేషన్ పేరుతో మార్కెట్‌లో వున్న సంస్థల్లో కొన్ని కంపెనీలు మాత్రమే నిజాయితీగా వ్యవహరిస్తున్నాయి. పచ్చని చెట్లవల్ల పచ్చనోట్లు కాస్తాయంటారా?.. ఎవరికి?..చెట్లు నాటినవాళ్లకా?..చెట్లమీద డబ్బు ఆదాచేసినవాళ్లకా?..ఇది ఎన్నేళ్లకి తేలుతుంది?..ఇవన్నీ పెట్టుబడి పెట్టేవాళ్లు వేసుకోవలసిన ప్రశ్నలు! పెట్టుబడి పెట్టినవారికి చివరికి మిగిలేదేమిటి అని ప్రశ్నించుకుంటే జవాబు ...?

**-ఎ.పద్మావతి**

మూర్ఛపోయాం. రెండురోజుల్లోనే మా ఆవిడ ప్రభావం చాలా గాఢంగా ఆమెపై పడిందన్నమాట!

★★★

ఓ వారం పదిరోజులుందామని వచ్చిన రవిచంద్ర, విజయ మా అన్యోన్య దాంపత్యాన్ని చూసి తట్టుకోలేక మరునాటి ట్రైన్‌కే వెళ్లిపోవడానికి సిద్ధమయ్యారు.

రాజ్యం, విజయ వంటింట్లో ఏదో స్వీటు చేసే ప్రయత్నంలో వున్నారు.

రవి బెడ్‌రూమ్‌లోకి వెళ్లి తన బట్టలు సూట్‌కేసులో సర్దుకుంటూ వుంటే నేను కూడా వెళ్లి వాడికి సహాయం చేస్తున్నాను.

''రవీ! నీ దగ్గరున్న డబ్బంతా ప్రయాణానికీ మొక్కు బంగారం కొనడానికే ఖర్చుపెట్టేసి వుంటావ్. కొంత డబ్బు నీ దగ్గరుంచడం మంచిది'' అని పర్సు బయటకి తీసాను.

నా ప్రయత్నాన్ని అడ్డుకుంటూ ''భలేవాడివిరా. బంగారం ఎప్పుడు కొన్నాను?'' అన్నాడు.

''మరి మొక్కు?''

''తిరుపతిలో బంగారం రేటు కాస్త తక్కువగా వుంటుందని మా ఆవిడ్ని నమ్మించాను. కొండమీదికి వెళ్లేముందు బంగారం కొనడానికన్నట్లు నేను బయటకి వెళ్లి పసుపుగుడ్డలో ఒక మామూలు రూపాయి కాసుని కట్టేసి జేబులో పెట్టుకుని వచ్చాను. దాన్ని సరిగా ఆ హుండీ దగ్గరే బయటకి తీసి మా ఆవిడకిచ్చేసి హడావుడిగా అందులో వేయించేసాను'' అన్నాడు తాపీగా.

''నిజం''? ఆశ్చర్యంతో నోరు తెరిచాను.

''కావాలంటే చూడు. బంగారం కొనడం కోసం తెచ్చిన డబ్బు అలానే వుంది'' అని తన సూట్‌కేసులోంచి పర్స్ బయటకి తీసి తెరిచి చూసి షాక్ తిన్నట్లుగా కళ్లు పెద్దవి చేసి చూసాడు.

''ఏమైందిరా?'' అని నేను కంగారుగా అడిగాను.

''విజయా...విజయా'' అని రవి కేకవేసాడు.

విజయ రాగానే ''మొక్కు బంగారం కొనడానికి వేరుగా వుంచిన నాలుగువేల రూపాయలు ఈ పర్సులోనే పెట్టాను. కనిపించడంలేదేంటి'' అన్నాడు రవి ఆందోళనగా.

విజయ ప్రశాంతంగా ఓ చిరునవ్వు ఒలికించి ''ఆరేళ్ల నుండి మీతో కాపురం వెలగబెడుతున్నాను. మిమ్మల్ని ఆ మాత్రం చదవలేనా! మీరిలాంటి అఘాయిత్యం ఏదో చేస్తారనే ముందుగానే మీ పర్సులో నుండి ఆ నాలుగువేలు తీసుకుని నిన్న రాజ్యంతో బయటకు వెళ్లినప్పుడు కాసు బంగారం కొన్నాను. పసుపుగుడ్డతో చుట్టి మీరిచ్చిన నాణెంతో పాటుగా ఆ కాసు బంగారం కూడా హుండీలో వేసేసాను'' అనేసి వెళ్లి పోయింది.

నేనూ రవీ ఆశ్చర్యంలోంచి తేరుకోక ముందే వంటింట్లో విజయ గలగలా నవ్వుతూ మా ఆవిడతో అంటున్న మాటలు వినిపించాయి. ''మావారు శ్రీవారికి శఠగోపం పెట్టాలనుకుంటే నేను మా శ్రీవారికే శఠగోపం పెట్టాను''. ★